




NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక · మన కోసం మన వార్త




అక్రమ దారిలో కొందరు,
ఆత్మహత్య దారిలో ఎందరో..

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 18-10-2024 | సంపుటి : 15 | సంచిక : 109 | పేజీలు : 12 | వెల : 5/-



# ఎక్కడ?

- తెలంగాణ ఉద్యోగులకు డీఏ, 9 అంశాల మాటేమిటి?
- రేవంత్ రెడ్డికి గుర్తుచేసిన హరీష్ రావు.
- దీపావళి కానుకగా బకాయిలు వెంటనే విడుదల చేయండి.
- బీఆర్ఎస్ తెచ్చిన నూతన ఈహెచ్ఎస్ విధానానికై డిమాండ్!


నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ :
తెలంగాణలో డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి కోసం ఉద్యోగులు నెలల తరబడి వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం కరవు భత్యం ప్రకటించారు. దీంతో తెలంగాణలోనూ డీఏలు ప్రకటించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. తాజాగా ఇదే అంశంపై మాజీమంత్రి హరీష్ రావు స్పందించారు. రేవంత్ రెడ్డికి 9 అంశాలను గుర్తు చేశారు. 1.కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో లో ప్రభుత్వ ఉద్యోగులందరికి హామీ ఇచ్చారు. ఆనాటికి పెండింగ్‌లో ఉన్న3 డీఏలను అధికారంలోకి రాగానే

మిగతా 2వ పేజీలో...



# రైతులకు అభయహస్తమేనా?

- భరోసా లేని రైతు బతుకులు
- ప్రభుత్వాలు మారినా మారని జీవితాలు
- ఆగని రైతు ఆత్మహత్యలు



నీలగిరివార్త - పొలిటికల్ బ్యూరో :
ఈ రాష్ట్రంలో కానీ ఈ దేశంలో కానీ రైతులకు సంబంధించి అనేక హామీలు, పథకలు వున్నా అందులో 10 శాతం కూడా అమలు కావడం లేదు అనేది వాస్తవం. పైకి మాత్రం" రైతే రాజు ..రైతే రారాజు". ఈ దేశానికి రైతే వెన్నెముక లాంటి బిరుదులు ఇచ్చి మభ్య పెట్టుతున్నారు కానీ నిజానికి రైతు వెన్నెముక విరిచి వేస-త్తున్నారు. కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న రాయితీలు, మాఫీ చేస్తున్నా బ్యాంక్ రుణాలలో రైతులకు సగం కేటాయించిన వారి బతుకులకు కనీసం బాగుపడేవి. కార్మిక, కర్షక, విద్యార్థులకు ఏదో విధంగా లబ్ధి అందిస్తున్న ప్రభుత్వాలు. రైతులకు వచ్చేసరికి ఎండమావి లాంటి వాగ్దానాలు మిగులుతున్నాయి. రైతుకు దక్కే సౌకర్యం ఎన్నికల హామీలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెద్ద పీట ప్రభుత్వాలు వేస్తునప్పాటకి నిధులు కేటాయించడంలో చివరి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారిన రైతుల జీవన ప్రమాణాలు మాత్రం మారలేదు.

**టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో**

రాష్టం వచ్చాక తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలో కూడా రైతులకు ఆశించిన స్థాయిలో లబ్ధి చేకూర లేదు. మొదట "రైతు బంధు" పేరిట ఏకారానికి ఏడాదికి 8 వెలు చొప్పున

మిగతా 2వ పేజీలో...

# మంత్రి పదవులు మహాదూరం!

- తెలంగాణా మంత్రివర్గ విస్తరణకు మహాదెబ్బ
- ఒకపుడు హర్యానా ఎన్నికలు అడ్డు ఇపుడు మహారాష్ట్ర ఎన్నికలు
- ఎన్నికలమూలంగా మంత్రివర్గ విస్తరణ మంచిది కాదన్న అభిప్రాయం
- ఎప్పటికప్పుడు ఏదోక అవాంతరంతో మంత్రివర్గ విస్తరణ వాయిదా
- హీట్ పెంచేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్
- ఆశావహుల్లో హడావుడిపై నీళ్ళు
- చివరకు ఏమి జరుగుతుందో?

నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ :
తెలంగాణా మంత్రివర్గ విస్తరణకు మహారాష్ట్ర ఎన్నికల రూపంలో పెద్ద దెబ్బ పడేట్లుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గం ఏర్పడి ఇప్పటికి పదిమాసాలవుతోంది. రేవంత్ తో పాటు మంత్రివర్గంలో 11 మంది ఉన్నారు. మంత్రివర్గంలో 17 మందికి ఛాన్సుంటుంది. ఖాళీగా ఉన్న ఆరు స్థానాలను భర్తీ చేయటానికి రేవంత్ చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఎప్పటికప్పుడు ఏదోక అవాంతరం ఎదురవుతున్న కారణంగా

మిగతా 2వ పేజీలో...



# ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా చేరడం లేదు.

- ఏమిటీ పరిణామం? ఎందుకీ దుస్థితి?
- ఎంపికై కూడా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు దూరంగా కొందరు
- నియామక పత్రాలు అందుకుని జాయిన్ కానివారు మరికొందరు
- తెలంగాణలో పరిస్థితి ఇది
- ఉద్యోగం చేయడం ఇష్టం లేకనో? ఆ కొలువులపై అయిష్టతా?



2లో




# బెదిరింపులే పెట్టుబడి!

- ప్రకాశంలో సాగుతున్న గ్రానైట్ అక్రమ దందా
- చీమకుర్తి గ్రానైట్ మాఫియా అక్రమాల పై చర్యలేవి : షేక్ సైదా
- గెలాక్సీలు చెల్లించే పన్నుల పై మోజు ప్రకృతిపై లేదా..?
- ప్రతి ఏటా మూడువేల కోట్ల రూపాయల అక్రమ రవాణతో పన్నులు ఎగవేత
- ప్రభుత్వం మారిన మారని అధికారుల వ్యవహారం.
- ఏపీసిసి అధికార ప్రతినిధి, డిసిసి అధ్యక్షులు షేక్ సైదా అగ్రహం వ్యక్తం..

బ్యూరో ఇంచార్జ్
(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త:
రూపాయి పెట్టుబడి లేకుండానే లక్షలాది రూపాయల సంపాదన..ఏ రోజుకు ఆ రోజు డబ్బులు వచ్చి జోబులో పడిపోతాయి..గ్రామ సరిహద్దుల ఆధారంగా ఎవరెవరికి ఎంతెంత చేరాలో అంతా చేరిపోతాయి.బెదిరింపులే పెట్టుబడిగా ప్రకాశంజిల్లా చీమకుర్తిలో యదేచ్చగా సాగుతున్న గ్రానైట్ అక్రమ దందా..ఇక్కడి నేతలకు మామూళ్ల

మిగతా 2వ పేజీలో...

# అరుణోదయ నాగన్నను వరించిన పురస్కారం



- సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం
- నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానించిన సుద్దాల ఫౌండేషన్
- ఈనెల 19న హైదరాబాదులో ప్రదానం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి :
గత ఐదు దశాబ్దాలుగా ప్రజల పాటలే తన ఉచ్చ్వాస నిస్వాసాలుగా రాజీ పడని పాటకు వెయ్యేళ్ళని నమ్మిన ప్రజా గాయకుడు. పేదరికం చుట్టుముట్టినా చెక్కు చెదరని సాంస్కృతిక విప్లవోద్యమ రథసారథి. ప్రజా వాల్మీకిలా ప్రజ్వలిస్తున్న గాయక నాయకుడు, ప్రజా గాయకుడు. సాంస్కృతిక విప్లవోద్యమంలో అరుణోదయమే తన ఇంటి పేరుగా ప్రజల నాలుకలపై తేలియాడుతున్న అరుణోదయ నాగన్నను 2024 సంవత్సరానికి సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పుర-స్కారం వరించింది. నాగన్న స్వగ్రామం తిరుమలాయపాలెం మండలం రాజారం. కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన నాగన్న అమరుడు శ్రీపాద శ్రీహరి తన స్వగ్రామం కావటం ఆయన స్ఫూర్తితో విప్లవోద్యమంలో చురుకైన కార్యకర్తగా ప్రజా గాయకుడిగా తన ప్రస్తానాన్ని ప్రారంభించారు. 1976 నుండి సిపిఐ ఎంఎల్ పార్టీలో చేరి తన జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేశారు. తన జీవిత భాగస్వామి లక్ష్మి (లక్ష్మక్క) తో అరుణోదయ సాంస్కృతిక విప్లవోద్యమంలో భాగసా-వ్యములు అయ్యారు. నాటి నుండి నేటి వరకు వారిరువురూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తమ జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. నాగన్న పాట ఒక తూటాలాగా పేలుతుంది. విప్లవోద్యమంలో ఆయన ఆటపాట యువతరాన్ని ఉ ర్రూతలూగించింది. కటిక పేదరికం అనుభవిస్తూ ప్రజలతో మమేకమై పోలీసుల లాఠీల తూటాలకు నెరవకుండా కతం తొక్కి పదం పాడుతూ పోరాటంలో ముందుండి

మిగతా 2వ పేజీలో...

## అరుణోదయ నాగన్నను వరించిన పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు.

**ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అరుణోదయ నాగన్న**

ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ అయినటువంటి అరుణోదయ నాగన్న గత కొన్ని దశాబ్దాల కాలంగా సాంస్కృతిక విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాట యోధుడు విప్లవోద్యమంలో ఆయన పోరాటపటిమ, శక్తి వెలకట్టలేనిది ఆయన పాటకు ఎంతో శక్తి ఉన్నది నాగన్నతో పాటు ఆయన సతీమణి లక్ష్మక్క ఇరువురు విప్లవ పార్టీలో ప్రజల పక్షాన జరిగేటువంటి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని తమ జీవితాలను ప్రజలకే అంకితం చేశారు. వారితో పాటు వారి ఏకైక కుమారుడు అజయ్ కూడా సంస్కృతిక విప్లవద్యమంలో పనిచేశారు. అరుణోదయ నాగన్న అంటే రెండు తెలుగు రాష్ట్రాలలో తెలియని వారు లేరు. ప్రతి పల్లెలోనూ ట్రాక్టర్ల పై వినిపించే ఆడియో పాటలు ఆయన స్వరం నుండే మార్మోగుతుంటాయి. ప్రస్తుతం నాగన్న కుటుంబం అతి పేదరికం అనుభవిస్తుంది. అంతటి పేదరికంలో కూడా సాంస్కృతిక విప్లవోద్యమాన్ని వదిలిపెట్టకుండా తమ గళాన్ని జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. ఆయన పాట ఆట విప్లవద్యమానికి ఉత్ప్రేరకమైనది. ప్రస్తుతం నాగన్న ఆరోగ్యం ఇంటికే పరిమితమైంది. నాగన్న జీవితాన్ని అధ్యయనం చేసిన సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సినీ గేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ నాగన్న ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. తమ తల్లిదండ్రుల పేరు మీద ప్రతి ఏటా ప్రముఖులకు ఇచ్చేటువంటి ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఈ అవార్డు సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కారానికి నాగన్నను ఎంపిక చేశారు. ఇప్పటివరకు గద్దర్, గోరేటి వెంకన్న, నారాయణమూర్తి, జయరాజు, అందెశ్రీ, విమలక్క లాంటి 12 మంది ప్రముఖులు ఎంపిక అయ్యారు. ఈనాటి ఈ ఎంపిక రెండు తెలుగు రాష్ట్రాలకి ఎంతో గర్వకారణం.

**నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానం పలికిన సుద్దాల ఫౌండేషన్**

సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కా రానికి నాగన్న ఎంపిక అనంతరం సుద్దాల ఫౌండేషన్ కమిటీ స్వయంగా ఖమ్మంలోని నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానం పలికారు. తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసామని హైదరాబాదులో ఈ నెల 19న బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య కళానిలయంలో పురస్కారాన్ని అందజేయనున్నామని తెలిపారు. ఈ మేరకు సుద్దాల అశోక్ తేజ, కమిటీ సభ్యులు నాగన్నను సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నాగన్న దంపతులు డాక్టర్ అశోక్ తేజకు శాలువా కప్పి సత్కరించారు. హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో ఈ అవార్డును అందజేయనున్నారు. ఈనెల 19న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర పూర్వ ప్రభుత్వ సలహాదారులు సుద్దాల సుధాకర్ తేజ అధ్యక్షతన జరిగే సభలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారంను నాగన్నకు అందజేయనున్నారు.



## బెదిరింపులే పెట్టుబడి!

మొదటిపేజీ తరువాయి..



నిత్యం సమర్పించాల్సిందే..డైలీ లైన్ మామూళ్ల పేరిట ఓ సమాంతర వ్యవస్థ నడిపిస్తున్నారు గెలాక్సీలా యాజమాన్యాలు..రాష్ట్ర ప్రభుత్వానికి గెలాక్సీ యాజమాన్యులు అదనపు పన్నులు చెల్లించవలు లేకపోయిన పరవాలేదు కానీ..నేతలకు మామూళ్లు మాత్రం ఠంచన్‌గా చేరిపోవాల్సిందే.. జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణా పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గురువారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పాత్రికేయుల సమావేశంలో ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో గ్రానైట్ అక్రమ రవాణా ద్వారా వందలు కోట్లు రూపాయలు అధికార పార్టీ నాయకులు,అధికారులు దండుకున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రానైట్ అక్రమ రవాణా ద్వారా వందల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని ఆయన అన్నారు.మైనింగ్ మాఫియా ప్రపంచ ప్రసిద్ధి చెందిన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ను 45 గ్రానైట్ క్వారీల ద్వారా అధికారికంగా రోజుకి 300 వాహనాల ద్వారా 3200 క్యూబిక్ మీటర్ల గెలాక్సీ గ్రానైట్ రాయి నీ తరలిస్తున్నారని అలాగే అనధికారికంగా మరో 3000 క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయి అక్రమ తరలింపు జరుగుతుందని సైదా మండిపడ్డారు. ప్రభుత్వం మారిన మైనింగ్ మాఫియాకు అడ్డుకట్టం వేయలేదనీ అధికారుల తీరు మారలేద నీ,ఎలాంటి అనుమతులు లేకుండా అత్యంత ఖరీదైన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ని కొండలను పిండి చేసి మైనింగ్ మాసియా క్వారింగ్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.అక్రమార్జనకు అలవాటు పడి మైనింగ్ మాఫియా కి సహకరిస్తున్న మైనింగ్,వాణిజ్య, ట్రాన్స్పోర్ట్,రెవిన్యూ,పోలీస్ యంత్రాంగమని సైదా తెలిపారు. విజిలెన్స్ చేత విచారణ జరిపించి మైనింగ్ మాఫియాకు ఎన్డీఏ ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతుందనీ మైనింగ్ మాఫియాకు సహకరిస్తున్న అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందనీ షేక్ సైదా సవాల్ విసిరారు.

# ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా చేరడం లేదు

- ఏమిటీ పరిణామం? ఎందుకీ దుస్థితి?
- ఎంపికై కూడా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు దూరంగా కొందరు
- నియామక పత్రాలు అందుకుని జాయిన్ కానివారు మరికొందరు
- అక్కడో ఇక్కడో కాదు తెలంగాణలో పరిస్థితి ఇది
- ఉద్యోగం చేయడం ఇష్టం లేకనో? ఆ కొలువులపై అయిష్టతా?






**నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ :** దేశంలో ప్రభుత్వ ఉద్యోగం కోసం లక్షలాది యువత ఎదురుచూస్తూనే ఉంది. డిమాండుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించక పోవడంతో నానాటికీ నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. అయితే ఇక్కడ మాత్రం వింత పరిస్థితి కనిపించింది. ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ జాయిన్ కాకుండా కొంత మంది దూరంగా ఉండిపోయారు. అది అక్కడో ఇక్కడో కాదు తెలంగాణ రాష్ట్రంలోనే కనిపించిన పరిస్థితి. ఉద్యోగానికి ఎంపికై కూడా పదుల సంఖ్యలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాకపోవడంపై ఆశ్చర్యం నెలకొంది. సర్కార్ ఉద్యోగం కోసం గ్రామీణ ప్రాంత అభ్యర్థులు సిటీకి వచ్చి మరీ కష్టపడుతుంటారు. ఏళ్లుగా ఖర్చులు చేస్తూ నిద్రాహారాలు మాని కష్టపడి చదువుతారు. అయితే ప్రభుత్వ కొలువు దక్కినా కొందరు గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగం చేసేందుకు అభ్యర్థులు అంతగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో చేయడం ఇష్టం లేకనో ఆ కొలువులు లేకనో కానీ నియామక పత్రాలు అందుకున్న చాలా మంది ఇప్పటికీ జాయిన్ కాకపోవడం ఆందోళన కలిగించే అంశం. టీజీపీఎస్సీ ద్వారా రాష్ట్ర నీటి పారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ)ల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. అందులో భాగంగా మొత్తంగా 687 మంది ఎంపికయ్యారు. 674 మంది మాత్రమే సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారు. వారంతా నియామక పత్రాలు అందుకున్నారు. మిగిలిన 13 మంది మాత్రం సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరవ్వలేదు. నియామకపత్రాలు అందుకున్న వారు ఈనెల 25 నాటికి పోస్టింగ్ వచ్చిన చోట రిపోర్టింగ్ చేయాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కేవలం 310 మంది మాత్రమే రిపోర్టు చేశారు. గత నెల 26న నియామక పత్రాలు అందజేయగా రిపోర్టు చేయడానికి 8 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. యువ ఇంజినీర్లకు తొలి పోస్టింగును గ్రామీణ ప్రాంతాల్లోని ఇస్తామని, ఎలాంటి ఒత్తిళ్లు తీసుకురావద్దని రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోస్టింగ్ ఇచ్చే సమయంలో చెప్పారు. అన్ని రకాల సదుపాయాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఇక. హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో 10 మంది ఏఈఈలకు పోస్టింగ్ ఇస్తే ఇప్పటికీ 9 మంది రిపోర్టు చేశారు. మహబూబ్‌నగర్ సీఈకి 48 మందిని కేటాయిస్తే కేవలం 8 మంది రిపోర్టు చేశారు. ఇక నల్లగొండ సీఈకి 76 మందిని కేటాయిస్తే 49 మంది, సూర్యాపేటకు 32 మందిని కేటాయిస్తే కేవలం ఇద్దరు మాత్రమే రిపోర్టు చేశారు. ఆదిలాబాద్ సీఈకి 24 మందిని కేటాయిస్తే 15 మంది, వనపర్తికి 53 మందిని కేటాయిస్తే 16 మంది, వరంగల్‌కు 30 మందిని కేటాయిస్తే కేవలం ఏడుగురు మాత్రమే రిపోర్టు చేశారు. అలాగే గజ్వేల్ పరిధిలో 72 మందిని కేటాయిస్తే 12 మంది, కరీంనగర్ సీఈకి 45 మందిని కేటాయిస్తే 14 మంది మాత్రమే ఇప్పటివరకు విధుల్లో చేరారు. ఈ 8 ఎనిమిది రోజుల్లో మిగతా క్యాండిడేట్స్ విధుల్లో చేరుతారా? లేదంటే జాబ్స్‌ను వదిలేస్తారా? అనేది తెలియని పరిస్థితి నెలకొనడం ఆసక్తికర పరిణామం.

# రైతులకు అభయహస్తమేనా?

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చిన తదుపరి 10 వెలకు పెంచారు. ఐతే ఈ పథకం ద్వారా రైతుల కంటే భూస్వాములకే అధిక మేలు జరిగింది అనే విమర్శలు కూడా వచ్చాయి. హామీ మేరకు లక్ష రూపాయల రుణమాఫీ పలు దఫాలు వారీగా చేసినా అందరికీ కాలేదు. ఇక చెరువుల మరమ్మత్తు, కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులతో భూగర్భ జలాల నీటి మట్టం పెరిగాయి. దీనితో రైతులకు మేలు జరిగింది అనేది వాస్తవం.అసలు ప్రాజెక్టుల వల్ల సాగు కానీ రైతులకు ఉచిత ఎరువుల పంపిణీ కానీ అసలు మొదలు కాలేదు. అంతే కాకుండా గతంలో వున్న అనేక రైతు సబ్సిడీలను ఎత్తివేసింది. ధరణి పేరిట దగా జరిగింది అనే విమర్శలు వచ్చాయి. మొత్తానికి"ఎడమ చేత రైతులకు పథకాలు ఇచ్చి కుడి చేత లాక్కున్నట్లు" గా ప్రభుత్వ పని తీరు ఉండేది. మొత్తానికి కొత్త రాష్ట్రంలో కొత్త పాలనలో రైతులకు కొత్త దనం ఆశించిన స్థాయిలో కనిపించలేదు. ఇది వాస్తవం కూడా. పైగా రైతుల చేతికి సంకెళ్లు వేసి భారీ అపఖ్యాతిని ప్రభుత్వం మూట కట్టుకున్నది. బిఆర్ఎస్ ఓటమి కి ఇది కూడా ఒక ప్రధాన కారణం అయ్యింది.

**కాంగ్రెస్ పాలనలో అంతే...**

10 ఏండ్ల టీఆర్ఎస్ పాలన తదుపరి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో కూడా రైతుకు ఒరిగింది ఏమి లేదు. పైగా రైతులకు ఇచ్చిన అనేక హామీలకు దిక్కు మొక్కు లేకుండా పోయాయి. నవంబర్ 17న (2023) గాంధీ భవన్ లో " అభయ హస్తం " పేరిట విడుదల చేసిన 42 పేజీల 62 హామీలతో కూడిన ఎన్నికల మ్యానిఫెస్టో ఇంకా అమలుకు నోచుకోలేదు. దీనిని ఎంతో అట్టహాసంగా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మానిక్ రావు ఠాక్రే. దీపాదాస్ మున్షీ, శ్రీధర్ బాబులు విడుదల చేసారు. దీనికి తోడు ఆరు గ్యారంటీల హామీలు ఉండనే ఉన్నాయి. వీటిలో ఒకే ఒక్కటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా మరేవీ అమలు కాలేదు ఇది వాస్తవం కాదా.ఇక "అభయహస్తం" లో ఎన్నో రైతు హామీలు వున్నాయి. రైతులకు 24 గంటల ఉచితవిద్యుత్తు, ఒకే విడుతలో 2 లక్షల రుణ మాఫీ,ఏడాది 3 లక్షల వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా ( రైతు బంధు) కింద ఎకరానికి ఏడాదికి 15 వెయ్యులు, కౌలు రైతులకు కూడా ఏడాదికి 15 వెయ్యులు వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వెయ్యులు లాంటివి ఉన్నాయి. క్వింటాల్ వరికి 5 వందల బోనస్ లాంటివి ఎన్నో. ఎన్నెన్నో ఉన్నాయి. కానీ ఇప్పుడు కొత్త విద్యుత్ కనెక్షన్ లు కూడా ఇవ్వడం లేదు. రైతులు బోర్లు వేయించుకొని కరెంట్ కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నారు. పట్టించుకునే వారు లేరు,ఇదిలా వుండగా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న ఇంకా రైతు భరోసా అమలు కాలేదు, సరి కాదా వాన కాలపు పంట భరోసా డబ్బులు కూడా ఇంకా పడలేదు. రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. మరోవైపు పంటలు కోత దశకు వచ్చాయి. కేవలం గత ప్రభుత్వం పంపిణీకి సిద్ధం చేసి ఎన్నికల కోడ్ తో ఆగిన డబ్బులు (5 వెలు) మాత్రమే వేసి చేతులు దులుపుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక అసలు అసలు భరోసా లేకుండా పోయింది రైతుకు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

**రెండు లక్షల రుణ మాఫీ.. ఒక మాయ జాలం !!!**

రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ ఒక మాయతంత్రంగా మారింది. ఆగస్టు 15 లోపు మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేస్తానని దేవుళ్ళ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రమాణం, ప్రమాణం లాగే మిగిలింది. ఇందుకు ప్రతీగా సవాల్ గా రాజీనామా చేస్తానని హరీష్ రావు చేసిన సవాళ్లు నీటి మూటలు అయ్యాయి కానీ మొత్తం రుణ మాఫీ కాలేదు. సిఎం అమలు చేయలేదు. ఈయన రాజీనామా చెయ్యలేదు. అంతా ఒక డ్రామా లాగ సాగింది. రైతు మాత్రం ప్రేక్షకుడు అయ్యాడు. మంత్రి వర్గం 31 వేల కోట్లను ఇందుకు కేటాయించగా మాఫీ జరిగింది కేవలం 17 వేల 933 కోట్లు మాత్రమే. 32.50 లక్షల మంది రైతులు రుణాలు తీసుకుంటే 22 37 848 మందికి మాత్రమే మాఫీ జరిగింది. మొదటి దశలో 11 50193 మందికి గాను 6098 కోట్లు, 2వ దశలో 640823 మందికి 6190 కోట్లు 3వ దశలో 446 832మందికి 5644 కోట్ల మాఫీ జరిగింది. మిగితా రైతులకు ఇప్పటి వరకూ మాఫీ కాలేదు. రుణ మాఫీ కానీ వారికి ప్రభుత్వం అర్థం లేని సమాధానం చెప్పున్నది. రేషన్ కార్డు లేదని 2 లక్షల కంటే ఎక్కువ రుణం వున్నదని విచిత్ర సమాధానం చెప్పున్నది. కానీ ఆగస్టు 15 గడిచి అక్టోబర్ 15 దాటిన ఇంకా మాఫీ మాత్రం కాలేదు. మిగితా వారికి ఎప్పుడూ మాఫీ అవుతుంది!? అనే ప్రశ్నకు స్పష్ట మైనా సమాధానం చెప్పే వారు లేరు ఈ ప్రభుత్వంలో. మరోవైపు కౌలు రైతులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. పెట్టు బడికి సరి పడా పంట రాక గిట్టుబాటు లేక ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నారు. రైతు వెన్నెముక విరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కండ్లు తెరవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# మంత్రి పదవులు మహాదూరం!

మొదటిపేజీ తరువాయి..

మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతోంది. రెండునెలల నుండి మంత్రివర్గ విస్తరణలో చోటు సాధించేందుకు చాలామంది సీనియర్లు చాలా గట్టి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. జిల్లాలు, కులాల వారీగానే కాకుండా అధిష్టానం దగ్గర తమకున్న పలుకుబడి కారణంగా ఎవరికి వారు మంత్రివర్గంలో చోటుకోసం రేవంత్ పై అన్నీ రకాలుగా ఒత్తిళ్ళు తీసుకొస్తున్నారు. నెలన్నర క్రితమే మంత్రివర్గ విస్తరణకు మీడియా ముహూర్తంకూడా పెట్టేసింది. విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా బాగా ప్రచారం జరిగింది. అయితే హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల నోటిఫికేషన్ రావటంతో విస్తరణ ప్రచారానికి బ్రేకులు పడింది. జమ్మూలో మిశ్రమ ఫలితాలు వచ్చినా హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోయింది. హర్యానా ఫలితంతో సంబంధంలేకుండా తెలంగాణాలో మంత్రివర్గ విస్తరణకు రేవంత్ పైన సీనియర్లు ఒత్తిళ్ళు పెంచేస్తుంటే ఇదే విషయమై రేవంత్ కూడా అధిష్టానంలో ముఖ్యనేతలతో పదేపదే విస్తరణ విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఈరోజో రేపో విస్తరణ జరుగుతుందని అందరు అనుకుంటున్న సమయంలో సడెన్ గా మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీఅయ్యింది. రెండు రాష్ట్రాల్లోను అధికారంలోకి రావటం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమికి చాలా కీలకమే అయినా రెండింటిలో మహారాష్ట్ర మరీ మరీ కీలకం. మహారాష్ట్ర ఎన్నికలు నెలరోజుల్లో పెట్టుకుని ఇపుడు తెలంగాణా మంత్రివర్గ విస్తరణ చేయటం మంచిదికాదని అధిష్టానం ముఖ్యులు అనుకుంటున్నట్లు పార్టీవర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణకు ఒకపుడు హర్యానా ఎన్నికలు అడ్డుపడితే ఇపుడు మహారాష్ట్ర ఎన్నికలు అడ్డుపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మహారాష్ట్రతో తెలంగాణాలోని జిల్లాలు ఆదిలాబాద్, నిజామాబాద్ సరిహద్దులు పంచుకుంటున్న విషయం తెలిసిందే. కాబట్టి మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణాలో సీనియర్లు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుంది. ఇపుడు గనుక మంత్రివర్గ విస్తరణ చేస్తే అవకాశాలు దక్కని వారు అలిగి నానా రచ్చచేసే అవకాశముంది. ఇదే జరిగితే మంత్రివర్గ విస్తరణ ప్రభావం మహారాష్ట్ర ఎన్నికలపైన నెగిటివ్ గా పడుతుంది. అందుకనే పై రెండు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన తర్వాతే తెలంగాణా మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశాలున్నాయని పార్టీవర్గాల సమాచారం.


హీట్ పెంచేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్

మంత్రివర్గ విస్తరణ తొందరలో జరగబోతుందనే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలతో ఒక్కసారిగా హీట్ పెరిగిపోయింది. రేవంత్ తో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధరబాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీ పర్యటన ఫైనల్ అయ్యింది. దాంతో ఆశావహులు, సీనియర్లు మరింతగా అలర్టయ్యారు. ఇపుడు ప్రాతినిధ్యంలేని జిల్లాలతో పాటు ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ్ సాగర్ రావు, వివేక్, వినోద్, నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డి లాంటి అనేకమంది సీనియర్ల హడావుడి మొదలుపెట్టేశారు. ఇంతలో సడెన్ గా రెండు రాష్ట్రాల ఎన్నికలనోటిఫికేషన్ జారీఅయ్యింది. దాంతో సీనియర్లు, ఆశావహుల్లో హడావుడిపై నీళ్ళు చల్లినట్లయింది. మరి చివరకు ఏమి జరుగుతుందో చూడాల్సిందే!

# అక్రమ దారిలో కొందరు, ఆత్మహత్య దారిలో ఎందరో..

**నీలగిరి వార్త - ఆదిలాబాద్ ప్రతినిధి (అనిల్ భగత్) :**





పేదరికం నిరుద్యోగానికి కేంద్ర బిందువుగా నిలిచిన కోల్ బెల్ట్ ప్రాంతంలో వలసలు రోజురోజుకు పెరుగుతుంటే మరోవైపు అవినీతి అక్రమార్కులకు ఆదాయాన్ని అందించే కుటిరా వరిశ్రమలుగా నిరుపేదలు నిలుస్తున్నారు. తమ జీవితాల్లో మార్పు కోరుకుంటూ బెల్ట్ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు ఇచ్చి అధికారం అందిస్తే పాలకులు మాత్రం అంధకారమైన ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమాలు మూడు వందల రోజులు గడుస్తున్నా చేయకపోవడం కనిపిస్తుంది. ఉపాధి అవకాశాలు సృష్టించడానికి అని, ఆదివాసీ గ్రామాల అభివృద్ధి లక్ష్యం అని, సింగరేణికి పూర్వవైభవం తెస్తామని, విద్య, వైద్య సేవలు మార్పు తెస్తామని పాలకులు నమ్మబలికిన తీరుకు నల్ల నేలే సజీవ సాక్ష్యం. సామాన్య ప్రజల్లో అత్యంత సామాన్యులం అంటూ అధికారంలోకి వచ్చిన పిదప ప్రజల పై పాలకులు అధికార దర్పం ప్రదర్శించడం ప్రజలకు అందుబాటులో లేకుండా మహానగరంలో తిష్టవేసిన తీరుపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాలు, మండలాల్లో అధికారం పేరుతో కొందరు కార్యకర్తలు మితిమీరిన జోక్యం, మరి ముఖ్యంగా మాజీ టీఆరెస్ నుంచి వలస వచ్చిన యువకులు, బెల్ట్ వ్యాప్తంగా అలాగే హైదరాబాద్ కేంద్రంగా ఉంటూ మొన్న బిఆరెస్ నిన్నటి నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేరుతో అక్రమ దందాలకు తెర లేపడం బెల్ట్ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. మెడికల్ అన్ ఫిట్ ఉద్యోగులు, భూ లావాదేవీలు, పోలీస్ కేసులో సెటిల్మెంట్స్ చేస్తామని, ఊహకు అందని వడ్డీ వ్యాపారులు, జిల్లా కేంద్రంలోని వ్యాపారుల నుండి మండల స్థాయి వ్యాపారుల వరకు పలు ఒప్పందాలు, నకిలీ బంగారం, నకిలీ వజ్జిరాలు, పేకాట, గూఢచర్యం తతంగానికి శ్రీకారం చుట్టారు. ఈ చైన్ సిస్టం వలలో చిక్కుకున్న వారు కొందరు యువకులు ఉండగా మరికొందరు ఉపాధి అవకాశాలు లేక పేదరికం వంటి కారణాలతో సింగరేణి కోల్ బెల్ట్ వ్యాప్తంగా గడిచిన పది నెలల వ్యవధిలో వందలాది మంది యువత బలవన్మరణానికి పాలుపడినట్లు తెలుస్తోంది.



ఆత్మహత్యలు ఇంకా పునరావృతం కావడం ఆత్మహత్యలకు కారణం తాగుబోతులు అంటూ అధికార ముద్ర మోపడం అత్యంత విషాదం. ఎలాంటి ఉపాది ఆధారం లేకుండా అక్రమ మార్గంలో కొందరు యువకులు ప్రయాణిస్తు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులతో లోపాయకారి ఒప్పందలతో లక్షలాది రూపాయలను పొందుతూ జిల్లా కేంద్రంలో ఫ్లాట్ లు సొంతం చేసుకుంటూ, భూ వ్యాపారులు, దందాలు చేస్తూ ఖరీదైన కారులలో కడుపులో చల్లా కదలకుండా ఖాదర్ రాజకీయాల మాటున కొందరు దర్జాగా మాటువేశారు. ఆత్మహత్యలకు పాలుపడుతున్న సామాన్య కుటుంబాలకు చెందిన బిడ్డలు తల్లిదండ్రులకు తోబుట్టువులకు ఆధారం కావాల్సిన వారు, సమాజం పట్ల బాధ్యత కలిగిన తరం వారు, అర్ధాంతరంగా తమ జీవితాలకు ముగింపు పలకడం పట్ల మృతుల కుటుంబాలకు మాత్రమే కాదు సమాజానికి సైతం తీరని నష్టంగా చెప్పవచ్చు. బలవన్మరణానికి పలుపడుతున్న వారిలో రాజకీయ నేపథ్యం, అధికారం అంటే ఏంటో తెలియని నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అత్యధికులు కావడం గుర్తించాల్సిన అంశం అని అనే వారు బెల్ట్ వ్యాప్తంగా లేకపోలేదు.

# ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి..



తక్షణమే చెల్లిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు ఇచ్చే డీఏలను సకాలంలో ప్రకటించి బకాయిలను నేరుగా ఉద్యోగస్థులకు నేరుగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

2.పార్లమెంట్ ఎన్నికల వేళ ఎంసీహెచ్ఆర్డీలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో సమావేశం అయ్యారు. ఆ మరుసటి రోజే కేబినెట్‌లో చర్చించి డీఏలు వెనువెంటనే విడుదల చేస్తామని మరోసారి హామి ఇచ్చి మాట తప్పారు.

3.మీరు అధికారంలోకి వచ్చి 10 నెలలైంది అయింది. ఈ నాటికి 5 డీఏలు ఉపాధ్యాయ, ఉద్యోగ, పింఛనర్లకు ప్రభుత్వం బకాయి పడింది. డీఏలు విడుదల చేయకపోవడం వల్ల ఒక్కో ఉద్యోగి నెలకు సుమారు రూ.5000 నుంచి రూ.20,000 వరకు నష్టపోవాల్సి వస్తుంది.

4.బకాయి పడ్డ 5 డీఏల మొత్తం 17.29 శాతం గురించి ఈనెల 23న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించాలి. దీపావళి కానుకగా బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

5.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కొత్త పీఆర్సీని ప్రకటించి 6 నెల్లోపు సిఫార్సులను అమలు చేస్తానని మేనిఫెస్టోలో చెప్పారు. అధికారంలోకి వచ్చి 10 నెలలు అయింది. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉంది. ఉపాధ్యాయ, ఉద్యోగ, పింఛనర్లకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

6.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా సప్లిమెంటరీ బిల్లులను 15 పనిదినాల్లో చెల్లిస్తామని చెప్పిన మీరు ఇప్పటికీ జీపీఎఫ్, సరెండర్ లీవ్ తదితర సప్లిమెంటరీ బిల్స్ నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఆ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

7.ప్రస్తుతం ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని తెస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు దీనిపై కూడా ఈనెల 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

8.ఈ ఏడాది మార్చి 31 తర్వాత రిటైర్డ్ అయిన సుమారు 5వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు రిటైర్డ్ మెంట్ బెన్ఫిట్స్ నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. వారికి రావాల్సిన జీపీఎఫ్, ఇల్ ఎన్ క్యాష్మెంట్, గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్, కమ్యూటెడ్ బకాయిల కోసం సచివాలయం చుట్టూ రిటైర్డ్ ఉద్యోగులు తిరగలేకపోతున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

9.ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్ల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన నూతన ఈహెచ్ఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అని మాజీమంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.



# హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన లక్ష్మీప్రియ కాలనీ అధ్యక్షులు బొడ యాదగిరి గౌడ్



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 17):

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ ప్రియ కాలనీ అధ్యక్షులు బొడ.యాదగిరి గౌడ్ గురువారం హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిపర్తి యాదయ్యను వారి కార్యాలయంలో కలిసి కాలనీ లోని సమస్యలను వివరించారు, కాలనీ అభివృద్ధి సహకరించాలని డీసీని కోరారు. కార్యక్రమంలో కాలనీలో వాసులు ఉన్నారు.

# అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 17):

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం డీఈ దామోదర్ తో కలిసి డివిజన్ లోని వసంత్ నగర్ కాలనీ, దత్తాత్రేయ కాలనీ,పద్మాలయా కాలనీ,గ్రీమ్ వుడ్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో సీసీ రోడ్లు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. పటిష్టమైన ప్రణాళిక తో వీలైనంత త్వరగా ఆయా కాలనీలో సీసీ రోడ్డు సదుపాయం కల్పించేలా చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా విద్యార్థుల బాధలు మారవా?

- నీల నాగరాజు

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలో జరిగిన విద్యార్థి సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను గత ప్రభుత్వం సరిగా విడుదల చేయకపోవడం వల్ల బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు,అదే పంథాను ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రయివేటు డిగ్రీ,పీజీ కళాశాలలు బంద్ చేస్తున్న క్రమంలో కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వేరే పథకాలకు,కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల మెస్ బిల్లులు,స్కాలరుషిప్,బోధనా రుసుములు చెల్లించడానికి మాత్రం బడ్జెట్ లేదా అని ప్రశ్నించారు. గత 3 సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు రాక ప్రయివేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులు ధ్రువపత్రాలు తీసుకునే సమయంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్, రవికుమార్, శ్రావణ్,మోహన్ చారి,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి, సూపరింటెండెంట్ లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐ లు, డి పి ఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్నను వరించిన పురస్కారం

సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం

నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానించిన సుద్దాల ఫౌండేషన్

19న హైదరాబాదులో ప్రధానం




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 17:

గత ఐదు దశాబ్దాలుగా ప్రజల పాటలే తన ఉచ్చ్వాస నిస్వాసాలుగా రాజీ పడని పాటకు వెయ్యేళ్ళని నమ్మిన ప్రజా గాయకుడు. పేదరికం చుట్టుముట్టినా చెక్కు చెదరని సాంస్కృతిక విప్లవోద్యమ రథసారథి. ప్రజా వాల్మీకిలా ప్రజ్వలిస్తున్న గాయక నాయకుడు, ప్రజా గాయకుడు. సాంస్కృతిక విప్లవోద్యమంలో అరుణోదయమే తన ఇంటి పేరుగా ప్రజల నాలుకలపై తేలియాడుతున్న అరుణోదయ నాగన్నను 2024 సంవత్సరానికి సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం వరించింది. నాగన్న స్వగ్రామం తిరుమలాయపాలెం మండలం రాజారం. కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన నాగన్న అమరుడు శ్రీపాద శ్రీహరి తన స్వగ్రామం కావటం ఆయన స్ఫూర్తితో విప్లవోద్యమంలో చురుకైన కార్యకర్తగా ప్రజా గాయకుడిగా తన ప్రస్తానాన్ని ప్రారంభించారు. 1976 నుండి సిపిఐ ఎంఎల్ పార్టీలో చేరి తన జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేశారు. తన జీవిత భాగస్వామి లక్ష్మి (లక్ష్మక్క) తో అరుణోదయ సాంస్కృతిక విప్లవోద్యమంలో భాగస్వాములు అయ్యారు. నాటి నుండి నేటి వరకు వారిరువురూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తమ జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. నాగన్న పాట ఒక తూటాలాగా పేలుతుంది. విప్లవోద్యమంలో ఆయన ఆటపాట యువతరాన్ని ఉగ్రూతలూగించింది. కటిక పేదరికం అనుభవిస్తూ ప్రజలతో మమేకమై పోలీసుల లాఠీల తూటాలకు నెరవకుండా కతం తొక్కి పదం పాడుతూ పోరాటంలో ముందుండి ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు.





**ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అరుణోదయ నాగన్న**

**సాంస్కృతిక విప్లవోద్యమానికి నాగన్న జీవితం ఉత్ప్రేరకం**

ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ అయినటువంటి అరుణోదయ నాగన్న గత కొన్ని దశాబ్దాల కాలంగా సాంస్కృతిక విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాట యోధుడు విప్లవోద్యమంలో ఆయన పోరాటపటిమ, శక్తి వెలకట్టలేనిది ఆయన పాటకు ఎంతో శక్తి ఉన్నది నాగన్నతో పాటు ఆయన సతీమణి లక్ష్మక్క ఇరువురు విప్లవ పార్టీలో ప్రజల పక్షాన జరిగేటువంటి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని తమ జీవితాలను ప్రజలకే అంకితం చేశారు. వారితో పాటు వారి ఏకైక కుమారుడు అజయ్ కూడా సంస్కృతిక విప్లవద్యమంలో పనిచేశారు. అరుణోదయ నాగన్న అంటే రెండు తెలుగు రాష్ట్రాలలో తెలియని వారు లేరు. ప్రతి పల్లెలోనూ ట్రాక్టర్ల పై వినిపించే ఆడియో పాటలు ఆయన స్వరం నుండే మార్మోగుతుంటాయి. ప్రస్తుతం నాగన్న కుటుంబం అతి పేదరికం అనుభవిస్తుంది. అంతటి పేదరికంలో కూడా సాంస్కృతిక విప్లవోద్యమాన్ని వదిలిపెట్టకుండా తమ గళాన్ని జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. ఆయన పాట ఆట విప్లవద్యమానికి ఉత్ప్రేరకమైనది. ప్రస్తుతం నాగన్న ఆరోగ్యం ఇంటికే పరిమితమైంది. నాగన్న జీవితాన్ని అధ్యయనం చేసిన సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సినీ గేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ నాగన్న ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. తమ తల్లిదండ్రుల పేరు మీద ప్రతి ఏటా ప్రముఖులకు ఇచ్చేటువంటి ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఈ అవార్డు సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కారానికి నాగన్నను ఎంపిక చేశారు. ఇప్పటివరకు గద్దర్, గోరేటి వెంకన్న, నారాయణ మూర్తి, జయరాజు, అందెశ్రీ, విమలక్క లాంటి 12 మంది ప్రముఖులు ఎంపిక అయ్యారు. ఈనాటి ఈ ఎంపిక రెండు తెలుగు రాష్ట్రాలకి ఎంతో గర్వకారణం.



**నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానం పలికిన సుద్దాల ఫౌండేషన్**

సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారానికి నాగన్న ఎంపిక అనంతరం సుద్దాల ఫౌండేషన్ కమిటీ స్వయంగా ఖమ్మంలోని నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానం పలికారు. తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసామని హైదరాబాదులో ఈ నెల 19న బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య కళానిలయంలో పురస్కారాన్ని అందజేయనున్నామని తెలిపారు. ఈ మేరకు సుద్దాల అశోక్ తేజ, కమిటీ సభ్యులు నాగన్నను సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నాగన్న దంపతులు డాక్టర్ అశోక్ తేజకు శాలువా కప్పి సత్కరించారు. హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో ఈ అవార్డును అందజేయనున్నారు. ఈనెల 19న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర పూర్వ ప్రభుత్వ సలహాదారులు సుద్దాల సుధాకర్ తేజ అధ్యక్షతన జరిగే సభలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారంను నాగన్నకు అందజేయనున్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 17.

మండల కేంద్రమైన పెద్దదోర్నాలోని నటరాజ్ సెంటర్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు గురువారం జరిగింది. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలతో ఎస్ ఐ వి మహేష్, ఆర్ ఐ. మండ్ల ప్రసాదు, డాక్టర్. అరుణ కుమార్, మండల టిడిపి కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, బట్టు. సుధాకర్ రెడ్డి,వాల్మీకి సంఘం నాయకులు భోగేం. పుల్లయ్య, కన్నెగంటి. శ్రీను, మండ్ల. రమణయ్య, మండ్ల. వెంకట రం గయ్య స్వామి, మీనిగా. కాశి రాములు,తోకల. వెంకటేశ్వర్లు, భో గేం. వెంకటేశ్వర్లులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి. మహేష్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవిత ఆదర్శనీయము, స్ఫూర్తిదాయకముఅని అన్నారు. వాల్మీకి మహర్షి చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని, శ్రీరాముడి దివ్య చరిత్రను రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. యువత మహర్షి స్ఫూర్తితో జీవిత లక్ష్యాలను ఉన్నతముగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. భోగెం. పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అలాగే ఆంధ్రప్రదేశ్లో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారు అన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్న వాల్మీకులు



బి.సి" ఏ"జాబితాలో ఉన్నారు, ప్రాంతీయ విభేదాలు తొలగించి, అన్ని జిల్లాల్లో ఉన్న వాల్మీకులను ఎస్టీ లుగా చేర్చాలని డిమాండ్ చేశారు. వాల్మీకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. 100 కోట్ల నిధులతో మంజూరు చేయాలని, వాల్మీకులకు కార్పొరేషన్ ద్వారారుణాలు ఇవ్వాలని కోరారు. మరియు 2017 డిసెంబర్ ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అన్ని జిల్లా లు సర్వే చేసి సత్యపాల్ కమిటీ నివేదిక ను రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదించాలని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో



ఆమోదించిన ఫైల్ ను ఢిల్లీకి పంపించారు,అయితే త్వరగా వచ్చే పార్లమెంట్లో ఆమోదముద్ర వేయాలని, ముఖ్యమంత్రి సొరవ తీసుకోవాలని కోరారు. వాల్మీకి జయంతి నీ అధికారికంగా సెలవు దినముగా ప్రకటించాలని కోరారు. భక్తులకు, ప్రజలకు తీర్థ ప్రసాదములు పంపించేశారు. అక్కడికి వచ్చిన అందరికీ అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు,కార్యకర్తలు,అభిమానులుభారీ ఎత్తున పాల్గొని నటరాజ్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు.



ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

ప్రజా శ్రేయస్సే ప్రథమ కర్తవ్యం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ

# కేటీఆర్‌కు మతి భ్రమించింది

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 17:

కేటీఆర్ మానసిక పరిస్థితి సరిగలేదని, ఆయన అధికార అహంకారం,డ్రగ్స్ నుండి బయటపడటానికి విత్ డ్రాల్ తో ఇబ్బంది పడుతున్నాడని డ్రగ్స్ ఉపయోగం కోసమే కేటీఆర్ అమెరికా పర్యటన నాడు మా ముఖ్యమంత్రి మిమ్మలని వైట్ చాలెంజ్ కి సవాల్ చేస్తే ఎందుకు రాలేదు? గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వానికి బుడిబుడి అడుగులేస్తోంది,ఇప్పుడే బారసాల అయింది అని చెప్పిన మీరు 10నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శలు చేసే కేటీఆర్ పదేళ్ల మీపాలన తాలూకు ఆర్థిక విధ్వంసం నుండి రాష్ట్రాన్ని బయటవేయడానికి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, కాంగ్రెస్ వచ్చాకనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది మీకు కనిపించడం లేదా? మహిళలకి ఉచిత బస్సు,గ్యాస్ సిలెండర్,పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ కనిపించడంలేదా? అనేక ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుంది మీకాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు కానీ మొన్ననే 11 వేల ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగింది, కేసుల గురుంచి కొంత మంది నాయకులు మాట్లాడుతున్నారు మీ ప్రభుత్వంలో బయటకు రావడానికి ప్రజలు భయపడ్డారు మీరు అనేక మంది మీద అక్రమ కేసులు పెట్టిన చరిత్ర మీది, మా ప్రజా ప్రభుత్వం వచ్చినాక ఒక్క అక్రమ కేస్ కూడా నమోదు కాలేదాని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వర రావు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం పది నెలల ఈ పది నెలల కాలంలోనే ప్రజలకు కావాల్సిన అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతున్నదని, గత ప్రభుత్వం చేసిన అప్పుల క్రింద 56 వేల కోట్లు అప్పు తీర్చడమే కాకుండా సమాంతరంగా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. కెసిఆర్ బయటకు రాడు కేటీఆర్,హరీష్ లు ప్రభుత్వం మీద పసలేని విమర్శలు చేస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నాయకులు ఢిల్లీలో మోడీ కాళ్ళకి మొక్కి ఆర్ ఎం బి పరిధి దాటి ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసిన వీరు నేడు ప్రజా రంజకంగా సాకుతున్న పాలన మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని, గత ప్రభుత్వం మేము ఖమ్మం లో ఒక బంక్ ముందు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసనగా బంక్ ముందు ధర్నా చేస్తే నాటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మీద,నా మీద,జిల్లా అధ్యక్షులు మీద కేసులు పెట్టిన మీరు కేసులు గురుంచి చెపుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది ఈ ప్రజా ప్రభుత్వంలో ఎవరి మీద అక్రమ కేసులు నమోదు కాలేదు...

ఇక నైనా కేటీఆర్,కెసిఆర్,హరీష్ లు బుద్ధి మార్చుకొని ప్రభుత్వానికి సహాయంగా ఉంటూ నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే దేశంలో మరే ప్రభుత్వం ఇవ్వని విధంగా నెల రోజుల్లోనే రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేసింది మరో 13 వేల కోట్లు రైతు రుణ మాజీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, కొన్ని కారణాల వలన రుణ మాఫీ ఆలస్యం అవుతుంది కానీ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చిత్తశుద్ధిగా ఉన్నది 18 వేల కోట్లు చేసాం మరో 13వేల కోట్లు చేస్తాం అని స్పష్టంగా చెపుతుంది. గతంలో వరదలు వచ్చినప్పుడు గత ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే వరద సహాయం ప్రకటించేది..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 16500 వేసింది వీరిలో కూడా కొన్ని టెక్నికల్ ప్రోబ్లం వలన ఆగినవి ఇవి కూడా త్వరలో వేస్తాం అని చెపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ, ఎస్సీ సెల్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, నగర కాంగ్రెస్ నాయకులు సత్యాల వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జహీరాబాద్ వాసి నియామకం



**జహీరాబాద్ నీలగిరి వార్త 17:**
తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా జహీరాబాద్ పట్టణనికి చెందిన మీ సేవ ఫయాజ్ ను ఏకగ్రీవంగాఎనుకున్నారు. అనంతరం ఫయాజ్ మాట్లాడుతూ 33 జిల్లాల కార్యవర్గ సభ్యులకు మీసేవ మిత్రులకు మరియు కొత్త కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు తగ్గిన న్యాయం చేస్తానని తెలిపారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి





**జహీరాబాద్ నీలగిరి వార్త 17:**
జహీరాబాద్ మండల పరిధిలోని చిరాగ్ పల్లి గ్రామంలో గురువారం శ్రీ తుల్జా భవాని మాత దేవాలయంలో శ్రీ పరుశురాముని విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ ఉజ్వల్ రెడ్డి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచ్లు, మాజీ యంపిటీసీలు, మండల నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలు పూర్తయిన నిర్మాణానికి నోచుకోని బీటి రోడ్డు : కొమ్ము గణేష్



**చండూరు,నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 17:**
సాంక్షన్ అయి 5 సంవత్సరాలు పూర్తి అయిన కొండాపురం నుండి వయా గొడ్డటిగూడ్డం మీదగా శెరిగూడ్డం రోడ్డు నిర్మాణంకు నోచుకోలేదని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ హ్యాఖనించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, తరువాత నాయకులు మరిచి పోతున్నారని గ్రామ ప్రజలు అన్నారు. కనీసం రవాణా సౌకర్యం లేక రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది అని స్కూల్ పిల్లలకు కూడా స్కూల్ కి టైం కి వెళ్ళలేక ఇబ్బందులకు గురవుతున్నారని, సంబంధిత అధికారులు ,ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొడ్డటి చక్రవర్తి,గునగంటి యాదయ్య, గొడ్డటి పెంటయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో సత్తా చాటిన మారుతి స్కూల్ విద్యార్థులు



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
జోగులాంబ గద్వాల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ఉమ్మడి జిల్లాకు ( సూర్యాపేట,నల్గొండ, యాదాద్రి)కు ప్రాతినిధ్యం వహించిన పట్టణంలోని శ్రీ మారుతి విద్యానికేతన్ విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ మీలా మహదేవ్, ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి, ఇన్ చార్జ్ సత్యనారాయణ, పి ఈ టి రామ్, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువే కాకుండా స్పోర్ట్స్ లో కూడా సమాన అవకాశాలు కల్పిస్తూ ఎంతోమంది విద్యార్థులను రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలకు తయారు చేస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ మారుతి విద్యానికేతనని అన్నారు.

## ఎంపీ కార్యాలయాన్ని ప్రారంభించున్న మంత్రి పొనం ప్రభాకర్





**జహీరాబాద్ నీలగిరి వార్త :**
విద్యార్థులకు నష్టం వాటిల్లెలా గురుకులాలు, కళాశాలలను మూసివేసి ఆందోళనలు చేపడితే భవన యజమానులు, విద్యాసంస్థలపై ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఎంపీ సురేష్ షెట్కార్ క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలపై కళాశాల యాజమాన్యాలు, అదే గురుకులాల భవనాల యజమానులు చేస్తున్న నిరసనలపై మంత్రి తీవ్రస్థాయిలో స్పందించారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలపై ప్రైవేటు విద్యాసంస్థలకు న్యాయబద్ధంగా నిరసన తెలిపే హక్కు ఉందని అన్నారు.

విద్యాసంస్థలను మూసివేసి విద్యార్థులకు నష్టం కలిగించేలా నిరసనలు చేపడితే సంస్థల యాజమాన్యాలపై చర్యలు తప్పవన్నారు. భారాస నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు అద్దె గురుకులాలు, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో ఆందోళనలు చేయిస్తుందని మంత్రి ఆరోపించారు. ఇలాంటి వారిపై చర్యలు చేపట్టేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని డిపోల అవసరాలకు అనుగుణంగా 1500 కొత్త ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఎంపీ షట్కర్, మాజీ మంత్రి చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు జహీరాబాద్ డిపోకు పది కొత్త బస్సులు ఇచ్చేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

## అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**జిల్లాలో తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు కేంద్రాల ఏర్పాటు**

**డిగ్రీ-2021 నవంబర్ లోపు పూర్తి చేసిన వారు అర్హులు**

**హవేలీ ఘన్పూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్**



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 17:**
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పట్టభద్రులు,శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హవేలీ ఘన్పూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం,ఉమ్మడి మెదక్- నిజామాబాద్-



అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం సంబంధించి అర్హత కలిగిన జిల్లాలోని తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.తేదీ 1-11-2021 కంటే ముందు డిగ్రీ,ఏదేని తత్సమాన అర్హతలు కలిగిన పట్ట భద్రులు,డిగ్రీ మెమో,ప్రొవిజనల్ సర్టిఫికెట్,ఆధార్ కార్డ్,ఓటర్ ఐడి,పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఈమెయిల్ ఐడి,ఫోన్ నెంబర్ అవసరం ఉంటాయన్నారు.అర్హులైన పట్ట భద్రులు ఫారం 18 తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ తహసిల్దార్ కార్యాలయం,రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా వెబ్ సైట్లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.
పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని,డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు.తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు.పూరించిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. నవంబర్ 6 వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు.

## మెదక్ జిల్లాలో పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 17:**
మెదక్ జిల్లాలో పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి మార్కెటింగ్,సహకార,సిసిఐ, పోలీస్,అగ్నిమాపక, వ్యవసాయ, కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్న దని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 36 వేల142 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా ,సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఈ నెల 25 వ తేదీ వరకు పత్తి కొను



గోళ్ళు ప్రారంభించాలని ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు,బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిపాక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు.యాప్‌ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవ చ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ అధికారి యాదయ్య,జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, అగ్నిమాపక అధికారి వేణు, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్,జిల్లా రవాణా అధికారి జి శ్రీనివాసరావు, మండలాల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు ధరలు అందుబాటులో తీసుకొని రావాలి : సిపిఎం



**నీలగిరి వార్త/ అక్టోబర్ 17 నల్గొండ జిల్లా ప్రతినిధి /శంకర్**

సిపిఎం కేంద్ర కమిటీ మేరకు మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో కూరగాయల దండతో పెరుగుతున్నటు వంటి ధరలకు వ్యతిరేకంగా వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని దాని పర్యావసరమే ఈరోజు సామాన్య మానవులు జీవితాలు గుదిబండ లాగా మారి పెరుగుతున్న ధరలకు సతమతమవుతున్నారని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ధరలను నియంత్రణకు పూనుకోవాలని ఈరోజు దినసరి కూలీ నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకు ఈ పెరుగుతున్న ధరలకు జీవితాన్ని ఎదురిదలేక ఇబ్బందులు పడుతున్నారని ఆ విషయము ఈ గుడ్డి చెవిటి పాలకులకు అర్థం కావడం లేదని వారు తెలిపారు. సామాన్య మానవుడు పండుగల సమయంలో నిత్యవసర వస్తువుల కోసం కూరగాయల కోసం మార్కెట్లో వెళితే వారు అక్కడున్నటువంటి ధరలను చూసి బెంబలెత్తిపోతున్నారని అయినా సరే ఈ ప్రభుత్వాలు వాటిని నియంత్రణ చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కనేకంటి రామకృష్ణ, సిపిఎం శాఖ కార్యదర్శి వస్కూల సూర్యం, కన్నెకంటి సీతారాములు, నీరజ, సైదులు, వెంకన్న, యశోద, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు





**జహీరాబాద్ నీలగిరి వార్త 17:**
జహీరాబాద్ పట్టణ పరిధిలోని శాంతినగర్ ముదిరాజ్ భావనములో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ త్వరితగతిన చేపట్టాలని ఎఐసిసి ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం అందజేత

**జహీరాబాద్ నీలగిరి వార్త 17:**
తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దిపాదాస్ మున్షీ ని గురువారం హైదరాబాద్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందుగానే ఎస్సీ వర్గీక రణ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే కార్పోరేషన్ల చైర్మన్ పదవులను మాదిగలకు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సంస్థగత నియామకాల్లో మాదిగలకు ప్రాదాన్యత కల్పించాలని కోరుతూ వినతిపత్రం అంద జేశారు. ఈ అంశంపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సతీష్ మాదిగ, గజ్జెల కాంతం తదితరులు పాల్గొన్నారు.



## జీవన భృతి కల్పించిన జమాతే ఇస్లామీ హింద్

**అభినందన మత పెద్దలు**



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న షేక్ యూసుఫ్ బీ భర్త లేట్ షేక్ అబ్దుల్లా అనారోగ్య కారణం చేత అవస్థలు పడుతున్న ఆమె కుటుంబ పరిస్థితిని,ఆర్థిక బాధలను తెలుసుకొని గురువారం జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ జమాతే ఇస్లామి హింద్ సంస్థ జిల్లా ప్రతినిధులతో మాట్లాడి వారి జీవన భృతికై ఒక తోపుడు బండితో పాటు హెూటల్ నడుపుకొనుటకు అవసరమైన సామాగ్రిని వారికి అందజేసారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ నవాబ్ జాని,ఉస్మానియా మస్జీద్ మౌజన్ మహమ్మద్ సిరాజ్ భాయ్ పాల్గొన్నారు. షేక్ యూసుఫ్ బీ కుటుంబ జీవన భృతి కొరకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ సాయం అందించడం పట్ల స్థానిక ముస్లిం సోదరులు,ముస్లీం పెద్దలు పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ ని అభినందించారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మహర్షి వాల్మీకి జీవితం,ఆయన వ్రాసిన కావ్యాలను,గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్,ఎపిఓ శైలజ,ఎన్.శైలజ, జూనియర్ అసిస్టెంట్ శౌరెడ్డి, యాదయ్య, ఆంజనేయులు,గిరిజా కుమారి,కార్యదర్శి ప్రసాద్,గోపి,సాయి లక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే, కాంగ్రెస్ ప్రభుత్వ అంతిమ లక్ష్యం

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం,రాష్ట్ర ప్రజా సమస్యల పరిష్కారం అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ .దీపదాస్ మున్షి అన్నారు, టీపీసీసీ అధ్యక్షులు .బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్ నందు నిర్వహించిన సమావేశంలో జీహెచ్ ఎంసి నగర మేయర్ .గద్వాల్ విజయలక్ష్మి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ .పూజిత గౌడ్ ,గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,రానున్న రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురేస్తామని తెలిపారు,ప్రజా వినతులు ఆలకించడం,వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని,ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతున్నామని,మౌళికవసతుల సమస్యల పరిష్కారానికికృషిచేస్తానని తెలిపారు.

## ఘనంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అవన్నీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ పుట్టినరోజు సందర్భంగా హైదర్నగర్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అక్కడి జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్లో పనిచేసే మహిళల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూన సత్యం గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , అనురాధ , గాయత్రి , మధు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిర వార్త

చందానగర్ పి జి ఆర్ స్టేడియం వద్ద బీజేవైఎం నాయకులు ఫిరంగి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని అక్కడ ఉన్నటువంటి స్థానికులకు సభ్యత్వాలు చేయించి నియోజవర్గ ముఖ్య నాయకులు విధిగా 500 వందలకు మించకుండా సభ్యత్వ నమోదు చేపట్టాలని, రాష్ట్రంలోనే శేర్లింగంపల్లి నియోజకవర్గం నమోదు కార్యక్రమంలో ముందు వరుసలో ఉంచాలని కోరారు.నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరిగి స్వచ్ఛందంగా ప్రజలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రవి కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శాంతి భూషణ్ రెడ్డి, రాజు సుధాకర్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్‌పాడ్ గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభం

### ప్రారంభికులు పాలకీడు తాసిల్దార్ కరుణాకర్





నీలగిరి వార్త పాలకీడు

పాలకీడు మండలం జానపహాడ్ గ్రామంలో ఐకేపీ (వరి ధాన్యం కేంద్రం ) ప్రారంభించిన పాలకీడు తహసీల్దార్ కరుణాకర్ కార్యక్రమం లో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్.వి,సుబ్బారావు మాజీ జడ్పీటీసీ మోతిలాల్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింరావ్ మండల ఏపిఎం, ఏ ఈ ఓ,గోపి స్వయం సహాయక సంఘం సభ్యులు ఉమా జ్యోతి గ్రామ కార్యదర్శి వెంకట్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు శ్రీకాంత్ చంటి మల్లేష్ రాంనర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం తెలుపుతూ సన్మానించిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో స్థానిక పేద ప్రజల పిల్లలు చదువుకు దూరం కావద్దనే సంకల్పంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తమ సొంత ఖర్చులతో ఎంపిపిఎస్ పాఠశాలను నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత పేద ప్రజల పిల్లలు బాల బాలికలు విద్యను అభ్యాసించాలని 2016 సంవత్సరంలో అందుబాటులోకి తీసుకొచ్చారు. 2016 సంవత్సరములో 8 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం సుమారుగా 450పైచిలుకు విద్యార్థులు విద్యనభ్యాసిస్తున్నారు. కార్పొరేటర్ చొరవతో తన సొంత ఖర్చులతో ఉపాధ్యాయులకు నెలసరి వేతనాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరుపున ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు మెరుగైన విద్య అందించలేక పోతున్నాము అనే ఆలోచనతో ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరకు గత కొన్ని ఏళ్ళుగా ప్రయత్నించడం జరిగిందని ఇటీవలే విద్యా కమిషన్ చైర్మన్ ఆకుల మురళి ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి ఉపాధ్యాయులను నియమించుట కొరకై వినతి పత్రం అందచేయగా వారు సానుకూలంగా స్పందించి పై అధికారులకు వివరించగ 24గంటల్లో ప్రభుత్వం తరుపున ఆరుగురు ఉపాధ్యాయులను నియమించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సీఎం రేవంత్ రెడ్డి కి, విద్యా కమిషన్ ఛైర్పర్సన్ ఆకుల మురళి కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేటర్ సంతోషం వ్యక్తం చేస్తు పేద కుటుంబాలకు చెందిన బాల బాలికల చదువు కొరకు నా వంతు కృషి ఎల్లపుడు ఉంటుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎంపీపీఎస్ పాఠశాల ఉంటుందని విద్యార్థులు మంచి మార్కులతో పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులు చదువుతున్నారని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసినప్పుడు ఆంగ్ల భాషలో ప్రావీణ్యత కనపరుస్తూ మాట్లాడడం గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థాయి కి ఎదగాలని ఐఏఎస్, ఐపీఎస్, లాయర్, ఇంజనీర్ అవ్వాలని ఆకాంక్షించారు. హెచ్ ఎం గంగాధర్ మాట్లాడుతూ.. శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పెద్ద మనసుతో ఈ ప్రాంత పేద ప్రజల పిల్లలు చదువులకు దూరం కావద్దని తమ సొంత ఖర్చులతో సుమారుగా 50 లక్షల రూపాయలతో పాఠశాలను అందుబాటులోకి తెచ్చినందుకు గర్వపడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధనలు విద్యార్థులు అభ్యసిస్తున్నారని కార్పొరేటర్ ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ శక్తివంచన లేకుండా విద్యార్థిని విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకై ఉన్నతమైన విద్యాబుద్ధులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం గంగాధర్ రావు, స్కూల్ మానేజ్మెంట్ కమిటీ ఛైర్మెన్ బస్వరాజ్, వైస్ ఛైర్మెన్ సుమలత, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, అశ్రఫ్, నూతన ఉపాధ్యాయులు పాండురంగ రావు, మౌనిక, మాధవి, విజయ, పూజిత, వనిత, స్థానిక వాసులు సారయ్య గౌడ్, యోగి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగో రోజుకు చేరిన ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాల నిరవధిక బంద్

**నాలుగవ రోజు చేరిన కళాశాల బంద్**

**అన్ని జూనియర్ డిగ్రీ ఒకేషనల్ పారామెడికల్ విద్యార్థులతో ర్యాలీ**

**దేవరకొండ ఆర్డిఓకు వినతిపత్రం**

**7,500 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలి**

**ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి**

**కళాశాలల మేనేజ్మెంట్ తో నిష్పక్షపాతంగా ప్రభుత్వం చర్చలు జరపాలి**

**ఆరు లక్షల మంది విద్యార్థులు రోడ్డుపైకి వచ్చారు**

దేవరకొండ నీలగిరి వార్త







రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ జూనియర్ డిగ్రీ కళాశాలల నిర్వధిక బంధు నాలుగవ రోజుకు చేరిందని దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ సభ్యులు తెలిపారు. నాలుగవ రోజు బుధవారం దేవరకొండ పట్టణం కొండమల్లేపల్లి పట్టణంలోని అన్ని ప్రైవేటు కళాశాలలో నిర్వహికంగా బంద్ పాటించాయి .దీంతో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల విద్యార్థులతో బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించి దేవరకొండ ఆర్డిఓ ఆఫీస్ వరకు నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అన్ని కళాశాలకు 7500 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి చే స్పష్టమైన హామీ ఇచ్చేవరకు నిధుల విడుదల అయ్యే వరకు కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. విద్యార్థుల చదువులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్‌తో చర్చలు జరపాలని ప్రభుత్వం జూనియర్ డిగ్రీ ప్రైవేట్ కళాశాల పట్ల నిష్పక్షపాతంగా వివరించాలని ప్రస్తుతం ఈ నాలుగు రోజుల నుండి దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు రోడ్డుపైకి వచ్చారని విద్యార్థుల భవిష్యత్తుకు ఆటంకం కలవకుండా ప్రభుత్వం చూడాలని దేవరకొండ ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ విద్యార్థి సంఘ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ దేవరకొండ ఆర్డిఓ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కొండమల్లేపల్లి అన్ని ప్రైవేట కళాశాలల వ్యవస్థాపకులు అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు అని తెలిపారు.

## జిల్లాలో పిల్లలందరికి పోషకాహారం అందాలి

**జిల్లాలో యస్ ఎ యుమ్,యమ్ ఎ యమ్ తో బాధపడుతున్న పిల్లలు లేకుండా చూడాలి**

**ఆర్ బి ఎస్ కె ద్వారా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-





జిల్లాలో పిల్లలందరికి నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమం(ఆర్ బి ఎస్ కె )పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు , శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ బి ఎస్ కె అనేది పిల్లల జీవన నాణ్యతను మెరుగుపర్చి సమగ్ర సంరక్షణ అందించే కార్యక్రమని,దీని ద్వారా పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు,వైకల్యంతో అభివృద్ధి ఆలస్యం, లోపాలు అనే 4 డి లను అలాగే గుండె,చర్మం, డెంటల్ లాంటి 32 సాధారణ ఆరోగ్య పరిస్థితులను పుట్టిన నుండి 18 సంవత్సరాల పిల్లలకు ముందస్తుగా గుర్తించి ఉచితంగా చికిత్స, శస్త్ర చికిత్స లతో సహా స్క్రీనింగ్ ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఆర్ బి ఎస్ కె బృందాలు 9 ఏర్పాటు చేశామని ప్రతి బృందం లో ఇద్దరు మెడికల్ అధికారులు, ఫార్మాసిస్ట్, ఎయన్‌యంలు ఉంటారని తెలిపారు.ఆర్ బి ఎస్ కె ద్వారా ఆరోగ్య సమస్యలతో గుర్తించ బడిన పిల్లలకు జిల్లా హాస్పటల్ నందు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పుట్టుకతో వచ్చే సమస్యలు, చెవి,గుండె సమస్యలకి సంబందించిన పిల్లలకు కావాల్సిన చికిత్స ల కొరకు నిమ్స్ హాస్పిటల్ కి గాని, యన్ జి ఓ సేవలు ద్వారా గాని చికిత్సలు అందజేయటం జరుగుతుందని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో సంవత్సరానికి రెండు సార్లు 0-6 సంవత్సరాల పిల్లలకి స్క్రీనింగ్ టెస్ట్ లు చేస్తామని వారిలో సమస్యలు గుర్తిస్తే వెంటనే పోషకాహారం అందించుటకు శిశు సంక్షేమ అధికారులకు తెలియపర్చాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో,ఉన్నత పాఠశాలలో, రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్ లు చేసి సంబంధిత మెడిసిన్స్, చికిత్సలను అందించవచ్చు అని తెలిపారు.వైద్య ఆరోగ్య సిబ్బంది, శిశు సంక్షేమ అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించి ప్రజలను ఆరోగ్యం సమస్యలనుండి సంరక్షించాలని సూచించారు. న్యూట్రిషన్ రెహబిలిటేషన్ సెంటర్ (యన్ ఆర్ సి ) నందు అన్ని సౌకర్యాలు కల్పించాలని డి యం హెచ్ కి కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి నాణ్యమైన పోషకాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో పోషణ్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అంగన్వాడీ సిబ్బందికి అభినందనలు తెలిపారు.జిల్లాలో పర్యవేక్షణ బృందాలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేస్తాయని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు హాజరు వివరాలు, స్టాక్ వివరాలు పరిశీలిస్తారని ఏమైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి యం హెచ్ ఓ కోటాచలం, డి డబ్ల్యూ ఓ నరసింహారావు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డాక్టర్ కోటి రత్నం, మెడికల్ అధికారులు, సి డి పి ఓ లు, సూపర్ వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, ఎ యన్ యం లు, ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎం సి పి ఐ యు పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక నేత అసెంబ్లీ టైగర్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మధ్యకాల ఓంకార్ గారి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నిజాం రజాకారులతోటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తూటాలకు ఎదురెల్లి ప్రాణానికి ప్రాణంగా పెట్టి భూములు పొందిన ఘనత కామ్రేడ్ ఓంకార్ కి దక్కుతుందని ఆయన అన్నారు. అలాగే అనేక గ్రామాల్లో నిర్వాసితులైన వారికి భూమి పట్టాలు కూడు గూడు నీడ కోసం అనేక ఉద్యమాలు చేసి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల వందనాలు పొందారని అటువంటి నాయకుడిని ఉద్యమం కోల్పోయిందని అతని వారసత్వాన్ని నాయకత్వాన్ని పుణికిపుచ్చుకొని రాబోయే రోజుల్లో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అలాగే ఈరోజు 17 నుంచి ఈ నెల 31 వరకు జరుగు వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సదా నందం, పరశురాం, భార్గవి, లీల, బాల్రాజ్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా ప్రకటించినందున గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. వఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన సుభాష్ రెడ్డి మిత్ర బృందం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

గురువారం రోజున ఎన్నికైన జిల్లాగ్రంథాలయ సంస్థ మద్ది చంద్రకాంత్ రెడ్డిని గురువారం రోజున కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మద్ది చంద్రకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ, సన్మానించి శాలువ కప్పి బొకే అందచేశారు సుభాష్ రెడ్డి మిత్ర బృందం తరపున ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమములో కప్పేర రవీందర్ రెడ్డి, మట్ట శ్రీనివాస్, జీవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి బొడుసు మహేష్ కు పదోన్నతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బొడుసు మహేష్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఉత్తర్వులు జారిచేశారు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ పర్యవేక్షకులు పూజిత సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ కూరగాయల శ్రీనివాస్ లు ఉన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భూంపల్లి గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చే అందించబడే ప్రతి ఒక్కటి పేద మధ్యతరగతి వాళ్లకు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెవెన్యూ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు గురువారం వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి హన్మజిపేట గ్రామాల్లో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిద చెక్కులను పంపిణీ చేశారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్నా నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని అందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి సన్నాక సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ప్రమాణస్వీకారం ఆదివారం 20 తేదీన సత్యా గార్డెన్లో ఉదయం 11 గంటలకు ఉంటుందని ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ జిల్లాలోని ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, బిక్కనూర్ మండల అధ్యక్షుడు భీం రెడ్డి, కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుల గూడెం శ్రీనివాస్ రెడ్డి ,బిబిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్ ,రాజంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్ మాచారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నౌసింగ్ ,పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి , బిక్కనూర్ సొసైటీ చైర్మన్ రాజు ,మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించికోవాలని, దైనందిన జీవితంలో ప్రతీ ఒక ఉద్యోగి తన ఆరోగ్య పరిరక్షణ అవసర మని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్తంగా గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు పలు పరీక్షల నిర్వహణ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 370 మంది ఉద్యోగులు వివిధ పరీక్షలు నిర్వహించుకున్నారు. సి.బి.పి., ఎల్.ఎఫ్.టీ.,బ్లడ్ యూరియా, ఏ1సి, మొదలగు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో కొంతమందికి శుక్రవారం రోజున డాక్టర్ల సూచన మేరకు లిపిడ్ ప్రొఫైల్, బి 12, థైరాయిడ్, తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డి ఓ డబ్ల్యు ఏ అధ్యక్షులు రాజారాం, కార్యదర్శి దయానంద్, టీ.ఎన్.జి. ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు భూమాన్న, టీ.జి. ఒ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో తనిఖీలు చేసిన ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి , మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఉగ్రవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. బిబిపేట్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. మొత్తానికి ఎమ్మెల్యే కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల్లో తనిఖీలు నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. పలు పాఠశాలలో పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్‌లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, కామారెడ్డి పట్టణంలో 2వ, వార్డ్ రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించారు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి.కామారెడ్డి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ అన్నారు. గురువారం పట్టణంలోని రామేశ్వర్ పల్లి కాలనీలో పరిశీలించి. డబల్ బెడ్ రూమ్ కాలనీలోని నెలకొన్న సమస్యలు, వీధిదీపాలు, డ్రైనేజ్ క్లీనింగ్, నీటి సమస్య వీలైనంత తొందరలో పరిష్కరిస్తానని పనులు గురించి తెలుసుకున్నారు. పట్టణంలో వార్డుల వారిగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్ క్లినిక్ గురించి చైర్ పర్సన్ వివరించారు. వీలైనంత తొందరలో కలెక్టర్ తో మాట్లాడి, పట్టాలు కూడా ఇప్పిస్తామని చెప్పడం జరిగింది, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత.కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, ఆర్.ఐ ఫుల్ సింగ్, మున్సిపల్ అధికారులు జవాన్లు పాల్గొన్నారు.

# 1271 రోజులుగా పేదలకు అన్నదానం



## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1271 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ చల్లా సత్తయ్య, ప్రతాప నటరాజు సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలు ఎత్తుకెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఆలయాలను ధ్వంసం చేసి విగ్రహాలు, వస్తువులను దొంగిలించిన వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో ముత్యాలమ్మ, పోచమ్మ, లక్ష్మమ్మ ఆలయాలను అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేసి విగ్రహాలు, విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారని వివరించారు. నిందితులను పట్టుకుని విగ్రహాలను రికవరీ చేయాలని కోరారు.

# ఘనంగా ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్: పద్మ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, షాకావత్ అలీ, సుభాష్ అప్ప, రెడ్డి డాక్టర్, ప్రముఖ వ్యాపారవేత్త ఓర బీమ్, ప్యాలాల రాములు, న్యాయవాది నాగం సాయిబాబు, కొండా శైలేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఫుట్బాల్ క్రీడాకారిణి గీతిక చౌదరికి సన్మానం

నీలగిరి వార్త

ఫుట్బాల్ క్రీడాకారిణి గీతిక చౌదరిని వసుధ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన 68వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ లో అండర్ 17 బాలికల రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా తృతీయ స్థానం సాధించింది. తృతీయ స్థానం సాధించిన జిల్లా జట్టులో నిజామాబాద్ నగరంలోని వసుధ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న గీతిక చౌదరి ఈ టోర్నీలో జట్టు తరపున అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. రాష్ట్ర స్థాయిలో జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ అందుకున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యం గీతికను అభినందించి హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నితీష్ మాలు, కరస్పాండెంట్ దీపక్ మాలు, వ్యాయామ ఉపాధ్యాయుడు హాకీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కంట్రోలర్‌ను కలిసిన జిల్లా ప్రతినిధులు



నీలగిరి వార్త

అంతర్జాతీయ ఆహార దినోత్సవం సందర్భంగా వినియోగదారుల రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతినిధులు హైదరాబాద్, గాంధీ నగర్ గోల్కొండ చౌరస్తా లోని లీగల్ మెట్రాలజి హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ కంట్రోలర్ యస్. రాజేశ్వర్ ను నిజామాబాద్ జిల్లా వినియోగదారుల సమాఖ్య సభ్యులు కలిశారు. రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సమస్య లపై చర్చించారు. వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాలపై 33 రోజులు, తెలంగాణా లోని 33 జిల్లాల్లో వినియోగదారుల చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వినియోగదారుల ప్రతినిధులు సాంబరాజు చక్రపాణి, పల్లె పాడు దామోదర్, మొగిలి చర్ల సుదర్శన్, శంకర్ లాల్ చౌరాసియా, కాసు విశ్వోధర్ రాజు, ఎ. శివ పార్వతి, పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్ లు తెలిపారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, నల్గొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ కై లీగల్ మెట్రాలజి తరపున అన్ని చర్యలు చేపడతామని అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ వినియోగదారుల ప్రతినిధులకు హామీ ఇచ్చారు.